# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు

# చెరలోనున్న దానియేలు



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Jonathan Hay

దత్తత చేసుకున్న వారు: Mary-Anne S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2017 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించు టకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

దానియేలు మరియు అతని ముగ్గురు స్నేహితులు ఇశ్రాయేలు దేశములో నివసించారు. ఒక దినాన్న బబులోను రాజు ఇశ్రాయేలు దేశముపై దండెత్తి అక్కడి ప్రజలందరిని చెరగొనిపోయాడు. దేశములోఉన్న తెలివిగల వారినందరిని రాజు బబులోను దేశమునకు తీసుకు వెళ్ళాడు. ఆ రాజు పేరు నెబుకద్నెజరు.



తాను చెరగొనిపోయిన వారిలో విశేషమైన తెలివితేటలు గలవారికి రాజు ప్రత్యేకమైన వసతులు కల్పించాడు. వారికి బబులోను భాషను నేర్పించి తన రాజ్యమును నడిపించుటలో వారిని ఉపయోగించుకోవాలనుకున్నాడు.



వారికి శ్రేష్ఠమైన భోజనం ఇవ్వబడింది. రాజు తినే భోజనంనుండే వారికి భోజనం ఇవ్వబడింది. ఆ భోజనం అన్య దేవతలకు అర్పింపబడింది కనుక దానియేలును అతని స్నేహితులును తినకూడదని నిశ్చయించుకొన్నారు.



అన్యదేవతలతో ఇశ్రాయేలు ప్రజలకు ఎలాంటి సంబంధం ఉండకూడదని దేవుడు సెలవిచ్చిన ప్రకారము దానియేలు దేవునికి వ్యతిరేఖముగా ఎలాంటి పాపము చేయనని వాగ్దానము చేశాడు.



దానియేలు తనపై అధికారిగా ఉన్న నపుంసకుల అధిపతితో రాజు భోజనమును తినకుండ ఉండుటకు అనుమతిని అడిగాడు. ఈవిషయం రాజుకు తెలిస్తే చాలా ప్రమాదం. అయినప్పటికి ఆ అధిపతి దానియేలుకు దయను చూపించాడు.



దానియేలు కోరినట్టుగా పది దినములు దానియేలుకు మరియు అతని స్నేహితులకు శాఖాహారమును మంచినీళ్ళను ఇచ్చి పరీక్షించిన తరువాత రాజు భుజించు భోజనమును భుజించివారికంటే వీరి ముఖములు కళగా కనిపించాయి. కనుక ఆ అధిపతి వారికి భుజించుటకు శాఖాహారమును ఇచ్చాడు.



ఈ యౌవనస్తులు దేవుని ఘనపరచారు. దేవుడు కూడా వీరిని ఘనపరచాడు. దేవుడు వీరికి సకల విద్యలయందు ప్రావీణ్యమును అనుగ్రహించాడు. ఈ దానియేలు కలలకు మరియు దర్శనములకు భావము చెప్పగల జ్ఞానము గలవాడు.





బబులోనులో
మూడు సంవత్సరముల
శిక్షణ తరువాత
శిక్షణపొందినవారందరూ
రాజైన నెబుకద్నెజరు
యొద్దకు తేబడ్డారు.



రాజు వారిలోనుండి
అందరికంటే శ్రేష్ఠులైన
దానియేలును అతని ముగ్గురు
స్నేహితులను ఎన్నుకున్నాడు.
తన రాజ్యములో ఉన్న
జ్ఞానులందరికంటే దానియేలు
అనేక రెట్లు శ్రేష్ఠుడని రాజు
గ్రహించాడు.

ఒక రోజు రాజుకు భయంకరమైన కల వచ్చింది.
రాజు శకునగాండ్రను, గారడీవిద్యగలవారిని,
మాంత్రికులను పిలిపించి వారితో
"నేనొక కల కన్నాను, దానిని
తెలుసుకొనవలెనని
వ్యాకులపడుతున్నాను"
అని అన్నాడు.



వారు రాజుతో "రాజు చిరకాలము జీవించుగాక.
కలను మాకు చెప్పినయెడల మేము దాని అర్ధమును
చెప్పెదము" అని అన్నారు.



రాజు వారితో "నేను కలను మర్చిపోయాను, కలను దాని భావమును నాకు చెప్పండి లేనియెడల మీరందరూ చంపబడుతారు. మీ ఇళ్ళు పెంటకుప్పగా చేయబడతాయి.



మీరు కలను కల భావమును నాకు
చెప్పగలిగిన యెడల మీకు గొప్ప
బహుమానములను ఇస్తాను"
అన్నాడు. కాని ఏ ఒక్కరూ ఆ
కలను మరియు కల
భావమును
చెప్పలేకపోయారు.



అందుకు వారు రాజుతో "భూమిమీద ఏ మనుష్యుడు కూడ రాజు అడిగిన సంగతిని చెప్పలేడు, దేవతలు కాకుండా మరెవరూ ఈసంగతిని చెప్పలేరు.



కాని దేవతలు మనుష్యుల మధ్య నివసించరు కదా!
అని సమాధానమిచ్చారు." అందుకు రాజు కోపముతో
మండిపడి "బబులోను జ్ఞానులందరిని
చంపివేయండి" అని ఆజ్ఞ ఇచ్చాడు.



సైనికులు దానియేలు కోసం
వచ్చినప్పుడు దానియేలు
రాజు యొక్క అధిపతియైన
అర్యోకుతో "రాజు
ఎందుకు జ్ఞానులందరిని
చంపాలనుకుంటున్నాడు?"
అని అడిగాడు. అర్యోకు
జరిగినదంతటిని
దానియేలుకు
వివరించాడు.



అప్పుడు దానియేలు రాజు సన్నిధికి పోయి కల భావమును తెలియచెప్పుటకు తనకు కొంత సమయం దయచేయమని రాజును బతిమాలాడు.



దానియేలు తన యింటికి
పోయి తన స్నేహితులైన
షద్రకు, మేషాకు, అబేద్నెగోలకు
ఈ విషయాలను తెలిపాడు.



దానియేలుకు ఈ కల దాని భావము తెలియదు కాని కలను దాని భావమును దేవుడు మాత్రమే చెప్పగల సమర్ధుడని తెలుసు. కల విషయంలో దానియేలు స్నేహితులు దేవునికి ప్రార్ధించారు.



దేవుడు దానియేలుకు కలను దాని భావమును బయలుపరచాడు గనుక అతడు పరలోకమందున్న దేవుని "నీ నామము యుగములన్నిటను స్తుతింపబడును గాక! నీవే జ్ఞానబలములు గలిగిన దేవుడవు" అని స్తుతించాడు.



కలను దాని భావమును దానియేలు వివరించినప్పుడు రాజైన నెబుకద్నెజరు దానియేలుముందు సాగిలపడి- "ఈ మర్మమును బయలుపరచుటకు నీవు సమర్థుడవైతివే; ...



... నీ దేవుడు దేవుళ్లకు దేవుడును రాజులకు ప్రభువునైయుండి మర్మములను బయలుపరచువాడునై యున్నాడని దానియేలుకు ప్రత్యుత్తరమిచ్చాడు."



మరియు రాజు దానియేలును బహుగా హెచ్చించి,
అనేక గొప్ప దానములిచ్చి, అతనిని
బబులోను సంస్థానమంతటిమీద
అధిపతినిగాను బబులోను
జ్ఞానులందరిలో ప్రధానునిగాను
నియమించాడు.



చెరలోనున్న దానియేలు

ఈ కథను మనము బైబిలులో

దానియేలు 1-2 అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును” కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమై దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు. దేవునిక తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్లు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ుల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16